క్లుప్తంగా

నేడు సమన్వయ కమిటీ సమావేశం

తుర్కయంజాల్: గణనాథుల నిమజ్జనం నేపథ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు తుర్కయంజాల్ రాక్కం సత్తిరెడ్డి గార్డెన్స్‌లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు పుర కమిషనర్ కె.అమరేందర్ లెలిపారు. ఈ సమీక్షలో మున్సిపల్, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్ పలు శాఖల అధికారులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. పురపాలక పరిధి గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు హాజరకావాలని ఆయన కోరారు.

హైడ్రాకు ఫిర్యాదులు

మీర్‌పేట: ప్రభుత్వ స్థలంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని మీర్‌పేట జిల్లెలగూడకు చెందిన బండి నగేష్ శుక్రవారం హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సర్వే నం. 155లోని సర్కారు జాగను కొందరు వ్యక్తులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. హైడ్రా అధికారులు స్పందించి, ఆక్రమణదారుల నుంచి భూమిని రక్షించాలని కోరారు.

ఆర్డీఓకు సన్మానం



ఆర్డీఓను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: ఆర్డీఓ సూరజ్‌కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు జి.ప్రభాకర్‌రెడ్డి, ఎండీ అప్జల్‌బేగ్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. శనివారం సూరజ్ ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో ఆయనకు శాలువాకప్పి సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆశాభావం వ్యక్తంచేశారు.

నిరంతరం వైద్య సేవలు అందించాలి



వైద్యులతో మాట్లాడుతున్న హేమంత్

వనస్థలిపురం: రాష్ట్రవ్యాప్తంగా విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో 24 గంటలు వైద్యసేవలు అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ సూచించారు. శుక్రవారం ఆయన ఆసుపత్రిని సందర్శించి సూపరింటెండెంట్ డా.కృష్ణ, ఆర్ఎంఓ జయమాల, డా.నాగేంద్రతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, వైద్యులు, మందులు, గదులు, ఇతర సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డా.త్రివేణి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలి



మాట్లాడుతున్న కార్పొరేటర్ జీవన్‌రెడ్డి

హయత్‌నగర్: ప్రపంచంలో అధిక సభ్యులు ఉన్న రాజకీయ పార్టీ బీజేపీ అని సభ్యత్వాలను మరింతా పెంచేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన నివాసంలో సభ్యత్వ నమోదుపై నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. డివిజన్‌లో నివాసాలు పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా వచ్చిన వారిలో ఎంతో మంది మోడీ అభిమానులు బీజేపీ కార్యకర్తలు ఉంటారని కాబట్టి కార్యకర్తలు కొత్తగా వచ్చిన వారిపై దృష్టి పెట్టాలన్నారు. గత ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా సేకరించిన వివరాల ఆధారంగా ఓటర్లను సభ్యులుగా చేర్చాలన్నారు.

రైతు బజారులలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు టమాట రూ. 15, వంకాయ రూ. 28, బెండ రూ. 28, పచ్చిమిర్చి రూ. 13–28, కాకర రూ. 23, బీర రూ. 35, క్యాబేజి రూ. 15, ఫ్రెంచి బీన్స్ రూ. 70, క్యారెట్ రూ. 50, దొండ రూ. 25–28, చిక్కుడు రూ. 60, గోకర రూ. 28, బీట్‌రూట్ రూ. 28, క్యాప్సికం రూ. 45, ఆలు రూ. 38, దోస రూ. 15, సొర రూ. 11, పొట్ల రూ. 13, ఉల్లిగడ్డ రూ. 49, చామగడ్డ రూ. 37.

దారంతా చెత్త.. రాకపోకలెట్లా?

- పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం
- పట్టించుకోని అధికారులు

ఎల్‌బీనగర్: కాలనీలు, బస్తీల్లో పేరుకుపోతున్న చెత్త, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించకపోవడంతో పరిసరాలన్నీ దుర్గంధంగా మారుతున్నాయని ఆయా ప్రాంతాల వాసులు వాపోతున్నారు. సాహేబ్‌నగర్ నుంచి ఇంజాపూర్ వెళ్లే రోడ్డులో భారీగా పేరుకుపోయిన చెత్త లోంచి దుర్వాసనతో వస్తుండటంతో రాకపోకలు సాగించకలేక పోతున్నామని వాపోతున్నారు. ఇళ్ల వద్దకు వస్తున్న స్వచ్ఛ ఆటోలకే చెత్త ఇవ్వాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నా కొందరి నిర్వాకంతో అందరికీ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గాలి వీచినప్పుడు చెత్తాలోని కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు అటుగా వెళ్లే వాహనదారులపై పడి ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. వివిధ మాసం దుకాణాల నిర్వాహకులు సైతం ఇక్కడే వ్యర్థాల పారబోస్తున్నారు. అసలే సీజనల్ వ్యాధులు పబలుతున్నాయని సంబంధిత అధికారులు స్పందించి పేరుకుపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు.



మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో..



మన్సూరాబాద్ బాల్‌రెడ్డినగర్‌కాలనీలో..

మన్సూరాబాద్: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోనూ చెత్త పేరుకుపోతుందని స్థానికులు వాపోతున్నారు. వారాల తరబడి చెత్త నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది విషజ్వరాలు ప్రబలుతున్నాయని భయాందోళనకు గురవుతున్నారు. బాల్‌రెడ్డినగర్‌కాలనీలో చెత్తను తరలించకపోవడంతో కుప్పలు, కుప్పలుగా పేరుకుపోయింది. గణేష్‌నగర్ కాలనీలో భారీగా చెత్త పేరుకుపోవడంతో అటుగా రాకపోకలు సాగించలేని దుస్థితి నెలకొందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

కందుకూరు: మండల పరిధి వివిధ ఫీడర్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దెబ్బడగూడ 11కేవీ వ్యవసాయ ఫీడర్, మహ్మద్‌నగర్ 11కేవీ ఫీడర్లలో లైన్ల షిప్టింగ్ పనుల కారణంగా.. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, 11కేవీ నేదునూరు టౌన్, మాన్యగూడ, అలీఖాన్‌పల్లి ఫీడర్లలో కొత్త సర్వీసుల పనులు నిమిత్తం, 11కేవీ సరస్వతిగూడ, లేమూరు టౌన్ ఫీడర్లలోని లైన్ల షిప్టింగ్‌ల నేపథ్యంలో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ పేర్కొన్నారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

హుడాకాంప్లెక్స్‌లో..

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ శారదానగర్, గంగా హాస్పిటల్, న్యూ మారుతీనగర్, బీరప్ప టెంపుల్ ఫీడర్ల పరిధి కాలనీల్లో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు, 11కేవీ కొహెడ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ న్యూ నాగోలు, చాణక్యపురి ఫీడర్ల పరిధిలో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ గణేశ్ నగర్ ఫీడర్ కింద ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు, 11కేవీ శివపురికాలని ఫీడర్ పరిధి మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, 11కేవీ తట్టిఅన్నారం ఫీడర్ కింద మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సరఫరా ఉండదని రామకృష్ణ పేర్కొన్నారు.

మీర్‌పేటలో..

మీర్‌పేట: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ జనార్దన్‌రెడ్డి నగర్ ఫీడర్ పరిధి భూపేష్ గుప్తానగర్, గాయత్రినగర్, న్యూ గాయత్రినగర్, శ్రీధర్‌కాలని, బాలాజీనగర్, విజయదుర్గకాలని, వివేక్‌నగర్, బండి సత్తయ్య కాలని, హనుమాన్‌నగర్, వేంకటేశ్వరకాలని, జిల్లెలగూడ విలేజ్, 11కేవీ జయశ్రీకాలని ఫీడర్ కింద సీతాహోమ్స్, మీర్‌పేట మున్సిపల్ కార్యాలయం, సర్వోదయకాలని, ప్రగతికాలని, సాయివిహార్‌నగర్, టీఆర్ఆర్ కళాశాల, ఎంఎల్ఆర్ కాలని, తిరుమల ఎన్‌క్లేవ్, వినాయకనగర్ కాలనీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ పేర్కొన్నారు.

ముగిసిన విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితారెడ్డి



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

మహేశ్వరం: విగ్రహప్రతిష్ఠాపనోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. మూడు రోజులుగా కొనసాగుతున్న శివ నందీశ్వర, పోచమ్మ, నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ పూజలు శుక్రవారంతో సమాప్తం అయ్యాయి. మండల పరిధి మాణిక్యమ్మగూడలోని శివాలయంలో ఉదయం అభిషేకం, పుష్పాలంకరణ, పంచామృతాభిషేకం, పాత కాల పూజలు, హోమాలు తదితర పూజలు చేశారు. మధ్యాహ్నం నందీశ్వర, పోచమ్మ, నాగదేవత యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, అష్ట బలి, మహాబలి, పూర్ణాహుతి, నేత్రోన్మీలనం, విశేష అలంకారం దర్శనం, రుత్విక్ సన్మానం పలు రకాల పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ఆదివారం బోనాలు చేస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే పి.సబితారెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మాణిక్యమ్మగూడ మాజీ సర్పంచ్ చంద్రయ్య గౌడ్, మాణిక్యమ్మ గూడ గ్రామ దేవాలయ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి తిరుతిరెడ్డి, దయాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశ్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, భూపాల్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

మహిళా సంఘాల పనితీరు భేష్



డ్వాక్రా సంఘాన్ని సందర్శించిన పొరుగు రాష్ట్రాల అధికారుల బృందం

ఎన్ఆర్ఎల్ఎం అధికారుల బృందం

మహేశ్వరం: మహిళా సంఘాల పనితీరు, ఆర్థికాభివృద్ధి బాగుందని జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ అధికారుల(ఎన్ఆర్ఎల్ఎం) బృందం కొనియాడింది. శుక్రవారం మండల పరిధి మొహబ్బత్ నగర్ గ్రామంలోని మహిళా డ్వాక్రా సంఘాన్ని 9 రాష్ట్రాలకు చెందిన ఎన్ఐఆర్డీ అధికారుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మహిళా స్వయం సహకార సంఘాల పనితీరు, పుస్తక నిర్వహణ, సంఘాలు ఏ విధంగా బలోపేతం అయ్యాయి తదితర వివరాలను సంఘం సభ్యులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొంది, జీవనోపాధి ఏర్పాటు చేసుకోవడాన్ని వారు అభినందించారు. వీరు చేపట్టిన కార్యక్రమాలను తమ రాష్ట్రాల్లో అమలు చేసుకుంటామని అధికారుల బృందం పేర్కొంది. కార్యక్రమంలో పంజాబ్, బిహార్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ అధికారులు, ఎన్ఐఆర్డీ మేనేజర్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శైలజ, ఏపీఎం సత్యనారాయణ, వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్ఆర్ఎల్ఎం అధికారులు, మండల మహిళా సమఖ్య అధ్యక్షురాలు కవిత, వీఓఏలు జమున, లక్ష్మి, విజయలక్ష్మి పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా ఉండండి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



రెడ్డి సేవా సమితి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

తలకొండపల్లి: రెడ్డీలందరూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. మండల పరిధి రాంపూర్‌లో రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు హరిమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన సమితి భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి, సమితి కల్వకుర్తి నియోజకవర్గ నాయకుడు శేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని చెప్పారు. తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను రెడ్డి నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సమితి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, శతాబ్ది టౌన్‌షిప్ ఎండీ శ్రీనివాస్‌రెడ్డి, స్థలదాత హరిమోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ

వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్



ఆమనగల్లు: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఓ

ఆమనగల్లు: అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధి ఆకుతోటపల్లి, శెట్టిపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన ఇంటింటి సర్వే చేశారు. ఈ సందర్భంగా లబ్ధిపొందని రైతుల వివరాలను సేకరించారు. అనంతరం మాట్లాడారు. రుణమాఫీ పొందని వారు మరలా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్జీల ఆధారంగా గ్రామాల్లో పర్యటిస్తూ కుటుంబ నిర్ధారణ చేపడతామన్నారు. కార్యక్రమంలో ఏఈఓ భూదేవి పాల్గొన్నారు.

కడ్తాల్: అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందుతుందని ఏఓ శ్రీలత అన్నారు. మాఫీ లబ్ధిపొందని రైతుల వివరాల సేకరణలో భాగంగా ఆమె శుక్రవారం మండల పరిధి న్యామతాపూర్ గ్రామంలో ఇంటింటి సర్వే చేశారు. అర్హులైన రైతులు, వారి కుటుంబీకుల వివరాలు, ఫొటోలు, ఆధార్ కార్డులను సేకరించారు. అనంతరం ప్రత్యేకంగా రూపొందించిన రుణ యాప్‌లో ఆ వివరాలను పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఆదిలక్ష్మి, ఏఈఓలు వందన, రమేశ్, అభినవ్, కేదార్‌సింగ్ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకోవాలి

ఎంపీడీఓ బాల శంకర్

మంచాల: విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో నడుచుకోవాలని ఎంపీడీఓ బాల శంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధి ఆరుట్ల ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు దుప్పట్లు, షూలు, కార్పెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ.. చదువులో పోటీపడాలని సూచించారు. ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నుంచి మీకు పూర్తి సహకారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా.. వార్డెన్‌కు తెలపాలని చెప్పారు. కార్యక్రమంలో వార్డెన్ బాషయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కడ్తాల్: మండల కేంద్రంలోని సత్యసాయి మందిరంలో స్త్రీ శక్తి లలితాంబిక బృందం, సాయి మందిర దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లలితా పరమేశ్వరి యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మూడో రోజు శుక్రవారం స్థాపిత దేవతా మండపారాధన, మాల మంత్ర హోమాలు, గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ఠాపన, విగ్రహప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, అమ్మవారికి పల్లకీ సేవ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు, పండితులు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతం

కడ్తాల్: మండల కేంద్రం, పరిసర ప్రాంతాల్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతాలు ఘనంగా జరిగాయి. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్–పద్మజ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఇందులో జయ ప్రకాశ్ జైన్, లింగమయ్యగౌడ్, ప్రభావతి, తహసీల్దార్ జయశ్రీ, నాయకులు గంప శ్రీను, వెంకటేశ్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, ఆరోగ్య రెడ్డి, లక్ష్మమ్మ, ఉమాదేవి, రేణుక, హేమలత, సాధన, పుష్ప, సుమతమ్మ, స్వప్న, జగదీశ్వర్‌గౌడ్, సుగంధ్, శ్వేత ఉన్నారు.

బీసీ మహాధర్నాను జయప్రదం చేయండి

కడ్తాల్: బీసీ మహాధర్నాను విజయవంతం చేయాలని పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బీసీ మహాసభ తెలంగాణ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్నా వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 2న కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే మహాధర్నాకు బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

గొట్టం బావిని కాపాడండి

మంచాల: ప్రజల దాహార్తి తీర్చిన గొట్టం బావిని కబ్జా నుంచి కాపాడాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆరుట్ల గ్రామంలో గొట్టం బావిని ఆయన పరిశీలించి మాట్లాడారు. మూడు దశాబ్దాల క్రితం గ్రామ ప్రజల తాగునీటి అవసరాల కోసం బావిని తవ్వించారని తెలిపారు. సుదీర్ఘకాలం తాగునీటిని అందించిన బావిని కొందరు కబ్జాచేశారని ఆరోపించారు. సంబంధిత అధికారులు స్పందించి కబ్జాచెర నుంచి బావిని పరిరక్షించాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మంచాల: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సీపీఎం జిల్లా నాయకుడు పోచమోని కృష్ణ పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ బెల్లి నర్సిరెడ్డి సహకారంతో శుక్రవారం మండల పరిధి బండలేమూర్ గ్రామంలో ముడిగె మల్లయ్యకు రూ.60వేలు, బూడిద పార్వతమ్మకు రూ.13,500, బూడిద యాదమ్మకు రూ.7వేల చొప్పున చెక్కులు అందజేశారు.



పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

మీర్‌పేట కూడలి శ్రీ కాశీనర్మదేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతం, కుంకుమార్చన కార్యక్రమాలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ ప్రధాన అర్చకుడు పాలకుర్తి సీతారామశర్మ తెలిపారు. – మీర్‌పేట

సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం

మొయినాబాద్: ప్రతిఒక్కరూ సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని మండల అభివృద్ధి అధికారి సంధ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని చిలుకూరులో శుక్రవారం ఫ్రైడే–డ్రైడేలో భాగంగా ఇంటింటికి తిరిగి జ్వర సర్వే నిర్వహించారు. పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాంలో ఇళ్ల చుట్టుపక్కల ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, డాక్టర్ సాయిబాబా, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ రూరల్‌లో..

మొయినాబాద్ రూరల్: గ్రామాల్లో పరిసరాలను ప్రతిరోజు పంచాయతీ అధికారులు శుభ్రం చేయించాలని మండల అభివృద్ధి అధికారి సంధ్య, ప్రత్యేక అధికారి కిషన్‌రావు, ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలతో చెత్తాచెదారం పేరుకుపోయి, మురుగు గుంతలు తయారై దోమలు, ఈగలు పెరుగుతున్నాయన్నారు. దీంతో విషజ్వరాలు, రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మండల వైద్యాధికారి, పంచాయతీ కార్యదర్శులు రంజిత్‌కుమార్, తారాబాయి, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట: సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ రవి చంద్రకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం పంచాయతీ రాజ్, ఎడ్యుకేషన్, ఆరోగ్యశాఖ, వెటర్నరీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిచంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో శానిటేషన్ నిర్వహించాలన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో జ్వర సర్వేలను నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు అందించాలని సూచించారు.

ప్రత్యేక పూజలు.. భక్తుల బారులు



దర్శనానికి బారులు తీరిన భక్తులు



ప్రత్యేక అలంకరణతో అష్టలక్ష్మి అమ్మవారు

దిల్‌సుఖ్‌నగర్: దిల్‌సుఖ్‌నగర్‌లోని వివిధ ఆలయాల్లో శ్రావణమాస ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆర్‌కేపురం డివిజన్‌లోని శ్రీఅష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస నాలుగో శుక్రవారం సందర్భంగా ఆదిలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ స్వామికి అభిషేకం, అమ్మవారికి లక్ష పుష్పార్చన, అలంకరణ, అష్టలక్ష్మి శ్రీలక్ష్మీ నారాయణ స్వామివారికి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

సామూహిక కుంకుమార్చన..

మన్సూరాబాద్: శ్రావణ మాసం శుక్రవారం పురస్కరించుకుని నాగోలు డివిజన్ పరిధి శ్రీసాయినగర్‌కాలనీలోని దుర్గాదేవి దేవాలయంలో అమ్మవారు హరిధసూత్ర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గణేష్‌యాదవ్, యాదగిరి, హనుమంతరావు, రమణమూర్తి, కేశవులు, మురళీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



కుంకుమార్చన చేస్తున్న మహిళలు